ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్న కొండబిట్రగుంట

విశాలాంధ్ర–బిట్రగుంట: బోగోలుమండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ప్రహరీ,,, గాలి గోపురం,, రధశాల భద్రత గది శంకుస్థాపన కార్యక్రమానికి శారదా పిటాధిపతి శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర బారతి స్వామి ఆదివారం సాయంత్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి రెండురోజులు గా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పిటాధిపతి విధుశేఖర భారతి స్వామి ని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి లు మేళతాళాలతో శాలువాలు కప్పి వేదమంత్రాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ శిలాఫలకాలకు శంకుస్థాపన పీఠాధిపతితో చేయించారు. అనంతరం పీఠాధిపతి విధిశేఖర భారతి ఉపన్యాసాన్ని ప్రసంగించారు. అనంతరం శారదా పీఠం తరఫున లక్ష రూపాయలు దేవాలయాల అభివృద్ధికి విరాళాన్ని అందజేశారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 18, నవంబరు -2024 4 పేజీలు

విద్య కాషాయకరణ, ప్రైవేటీకరణను అరికట్టాలి - ఏఐఎస్ఎఫ్ మాజీ దయాశంకర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐ ఎస్ఎఫ్) నెల్లూరు నగర నియోజకవర్గ మహాసభలను పట్టణంలోని జీవీకె మెమోరియల్ హాస్పిటల్ నందు నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు విశాలాంధ్ర బ్యూరో దయాశంకర్ ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాశంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేయాలని ఆయన కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యను శాస్త్రీయ దృక్పథంతో కాక విద్యను జాతీయకరణ చేస్తూ శాస్త్రీయ విద్యా విధానాన్ని లేకుండా చేస్తుందని దీనిపైన విద్యార్థులు పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు. అదేవిధంగా సోషల్ మీడియా పేరుతో విద్యార్థులు తప్పు ద్రవ పడుతున్నారని అటువంటి వారిని సక్రమ మార్గంలో పెట్టవలసిన బాధ్యత విద్యార్థి సంఘాలకు ఉన్నదని ముఖ్యంగా సెల్ఫోన్ల ద్వారా టెక్నాలజీని ఉపయోగిస్తూ శాస్త్రీయ దృక్పథంతో అభివృద్ధి వైపు ఆలోచించే విధంగా విద్యార్థులు నేర్చుకోవాలని కానీ నేడు చాలామంది విద్యార్థులు సెల్ఫోన్ ద్వారా అశాస్త్రీయమైన అసాంఘిక కార్యకలాపాలకు వినియోగించడం జరుగుతున్నదని అటువంటి వారిని సక్రమం వర్గంలో నడిపించవలసిన బాధ్యత ఈ అఖిలభారత విద్యార్థి సమాఖ్యకు ఉన్నదని దానికోసం ప్రతి ఏఐఎస్ఎఫ్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం పూట భోజనం కార్యక్రమాన్ని తిరిగి ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని

అధికారం వచ్చాక ఆ మాటను ఇప్పటివరకు నిలబెట్టుకోలేదని రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల పైచిలుకు విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్నారని ఈ పథకం అమలు అయితే దాదాపు విద్యార్థులు అందరూ కూడా చాలా సంతోషిస్తారని ముఖ్యంగా రూరల్ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులు వారి యొక్క విద్యను ఆటంకాలు లేకుండా పూర్తిచేసుకుంటారనితెలిపారు. ఇప్పటికేచాలామంది రూరల్ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుకు దూరం అయి బాల కార్మికుల్లాగా మిగిలిపోయారని అని తెలిపారు. అదేవిధంగా జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన నేటికీ ఆ హామీ అమలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న దాదాపు 3480 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారం వైపు ఆలోచన చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చూస్తామని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి హెచ్చరికలు తెలియజేశారు. అనంతరం నెల్లూరునగర నూతన సమితిని 27 మందితో ఎన్నుకోవడం జరిగింది. ఈ సమితికి నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా హనీష్, శివం వర్మ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన ఆఫీస్ బేరర్స్ సందీప్,జీవన్,సాయి, శరణ్,మౌలి, జాహ్నవ్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ మహాసభకు నెల్లూరు నగరంలోని వివిధ కళాశాలలా నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

మండల,మునిసిపల్ కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రజల వద్దకు పరిపాలనను మరింత చేరువ చేసే ప్రయత్నంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని వికేంద్రీకరణ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి మున్సిపల్ కార్యాలయాల్లో, మండల కేంద్ర కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు వారికి చేరువలోని మండల కార్యాలయాల్లో అర్జీలు సమర్పించవచ్చునన్నారు. అదేవిధంగా అధి.కారులందరూ ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా త్వరితగతిన పరిష్క రించాలని, అలాగే పరిష్కారంలో అత్యున్నత ప్రమాణాలను పాటించా లన్నారు. ఈవిధమైన పాలనను మరింత అందుబాటులోకి తీసుకు రావడానికి, పారదర్శకంగా, ప్రజల అవసరాల కనుగుణంగా ప్రభుత్వం ప్రతిస్పందిస్తుందని, ఆవిధమైన ప్రభుత్వ నిబద్ధతను ప్రజలకు తెలియ జేస్తుందన్నారు. కావున మండల స్థాయి అధికారులందరూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలన్నారు.

పేదవాడికి ఇంటిని ఇచ్చేంతవరకు పోరాటం సాగిస్తాం- ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు జిల్లాలో అర్హత ఉన్న ప్రతి పేదవానికి ఇల్లు ఇచ్చేంత వరకు పోరాటాని కొనసాగిస్తామని అఖిల భారత యువజన సమాఖ్య నెల్లూరు జిల్లా కన్వీనర్ షేక్ మున్న అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని వెంకటేశ్వర పురం జనార్దన్ రెడ్డికాలనీ, భగత్ సింగ్ నగర్ లలో ఉండే పేదవారి వద్ద నుంచి అఖిల భారత యువ జన సమాఖ్య ఆధ్వర్యంలో ఇళ్ల కొరకు అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలు అన్నిటిని తీసుకుని వెళ్లి జిల్లా అధికారులకు అందజేయడమే కాకుండా వారికి ఇళ్ల మంజూరు అయ్యేంతవరకు రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అర్హులైన పేద వారందరికీ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలను పట్టించుకోవడం దారుణమని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏది కూడా ఆచరణలో లేదన్నారు. సీపీఐ, ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో సేకరించిన ఈ అర్జీలను సచివాల యాలలో సంబంధిత ఉద్యోగులకు అందజేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీలో పేరుతో ఇచ్చిన స్థలాలు ప్రజలకు ఎందుకు ఉపయోగ కరంగా లేవని తక్షణం రాష్ట్ర ప్రభుత్వం వారందరికీ తగిన విధంగా న్యాయం చేకూరిలా అందరికీ డివోషనల్ స్థలాలతో పాటు వారికి అవసరమైన మేరకు ఇంటి నిర్మాణం కోసం గ్రామాలలో రెండు సెంట్లు పట్టణాలలో మూడు సెంట్లుతో పాటు రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని మున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో54 డివిజన్ ప్రజలు ఇళ్ల స్థలాలకు1500 అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సయ్యద్ సర్దార్ బాదుల్లా సాబ్ భాష గౌస్‌బాషా మునీర్ ఎన్.మధు వాసుదేవ రెడ్డి షబ్బీర్ ముజ్జ షాహిద్ ఖాజా పాల్గొన్నారు.

రెడ్ క్రాస్‌కు చేయూత.. రెడ్ క్రాస్ తలసేమియా ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర– కావలి: రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలకు చేయూత అందిస్తానని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆర్డీఓ కార్యాలయ ఆవరణలోని రెడ్ క్రాస్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన తలసేమియా డే కేర్ సెంటర్ భవనంను ప్రారంభించి, అక్కడ చికిత్స పొందుతున్న తలసేమియా బాధిత బాలబాలికలను ఆయన పరామర్శించారు. తరువాత ఆధునికరించిన రక్తకేంద్రంను రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఆరుమళ్ళ శ్రీధర్ రెడ్డితో కలసి ప్రారంభించి, అక్కడ నూతనంగా ఏర్పాటుచేసిన యంత్రసామాగ్రిని, పరికరాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రముఖ వైద్యులు రెడ్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో అయన మాట్లాడుతూ తనకు రెడ్ క్రాస్ అంటే కేవలం రక్తసహాయం చేసే సంస్థ గానే తెలుసనీ, కావలి రెడ్ క్రాస్ లో 12 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని ఇప్పుడే తెలిసిందని అన్నారు. 1863 వ సంవత్సరంలో హెన్రీ డునాంట్ ప్రారంభించిన రెడ్ క్రాస్, ఖండాతరాలను దాటి కావలికి చేరి, ప్రజలకు ఎనలేని సేవలు అందించడం విశేషమని అన్నారు. సంభంధిత మంత్రులతో మాట్లాడి, ప్రభుత్వం నుండి తగు సహాయం అందిస్తానని అన్నారు. కావలిని కనకపట్నంగా తీర్చిదిద్దాలనే తన ఆకాంక్షలో రెడ్ క్రాస్ కూడా ఒక భాగం అయ్యి తద్వారా ప్రజలకు పలు సేవలు అందిస్తామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఒక సేవా సంస్థగా ఇలాగే ఉండేలా చూడాలని కోరారు. కావలి కనకపట్నం దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఆరుమళ్ళ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తాను జాతీయ పాలకమండలి సభ్యునిగా కూడా ఉన్నానని, దేశంలో ఎక్కడా కావలి లాంటి చిన్న పట్టణంలో రెడ్ క్రాస్ కావలి శాఖ

అందించే సేవలు లేవని అన్నారు. కావలికి తగిన గుర్తింపు ఇచ్చేందుకు తాము రవిప్రకాష్ కు రెండూ సార్లు రాష్ట్రపాలకమండలిలో స్థానం కల్పించామని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ కు ఆర్థికంగా సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ జిల్లా శాఖ చైర్మన్, శాసనమండలి సభ్యులు పి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతు ఈరోజు ప్రారంభించిన తలసేమియా డే కేర్ సెంటర్ కు తమ పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. డాక్టర్ బెజవాడ రవికుమార్, రవిప్రకాష్ లు కావలి రెడ్ క్రాస్ అందించే సేవలను వివరించారు. అనంతరం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని రెడ్ క్రాస్ బాధ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ విరాళాలు ఇచ్చిన 28 మంది దాతలను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాధ్యులు కె హరినారప రెడ్డి, కలికి శ్రీహరి రెడ్డి, స్వర్ణలత, సుధీర్ నాయుడు, ప్రసన్నంజనేయులు, టీం సేవియర్స్, జనసేన విజ్ఞాన వేదిక, లైవ్స్ బ్లడ్ వరల్డ్ సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా, జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, మలిరెడ్డి కోటారెడ్డి, అజయ్ బాబు, ఏ సాయిరాం టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి నల్లారి కుటుంబంతోనే సాధ్యం : నల్లారి రియాజ్

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు నియోజకవర్గ అభివృద్ధి నల్లారి కుటుంబంతోనే సాధ్యమని పీలేరు ముస్లిమ్స్ మైనార్టీ టిడిపి నాయకుడు నల్లారి రియాజ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో పీలేరు నియోజకవర్గాన్ని దశాదిశాల అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు తర్వాత జరిగిన పరిస్థితుల ప్రభావాల వలన అధికారంలోకి వైసిపి ప్రభుత్వం వచ్చి రాష్ట్రం అతలాకుతలంగా ఏర్పడమే కాకుండా రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీసింది అని తెలిపారు ప్రస్తుతం జరిగిన ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని పీలేరు నియోజకవర్గ ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించారాని పేర్కొన్నారు అలాగే అసెంబ్లీలో పీలేరు ఎమ్మెల్యే ప్రజా సమస్యలను లేవనత్తు, పీలేరు నియోజకవర్గంలోని పీలేరు, కలికిరి, వాల్మీకిపురం ఆసుపత్రులలో డయాలసిస్ ఏర్పాట్లు చేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరామని తెలిపారు.పీలేరు నియోజకవర్గాన్ని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అభిరుద్దితో పాటు, సన్మమం పరుగులు పెడుతుందన్నారు. నల్లారి కుటుంబం తమ రాజకీయ చరిత్రలో ఎన్నో సంక్షమాలు, అభిరుద్ది కార్యక్రమాలు చేశారని నల్లారి రియాజ్ పేర్కొన్నారు.అందుకే తమ ఇంటి పేరును నల్లారి గా మార్చుకొని నల్లారి రియాజ్ గా ఉంటు నల్లారి కుటుంబనికి నమ్మిన బంటుగా ఉన్నామని తెలిపారు.

పీలేరులో గ్రంథాయ ఉద్యమ కారుల సంస్మరణ సభ

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు గ్రంథాలయంలో గ్రంథాయ ఉద్యమ కారుల సంస్మరణ సభ నిర్వహించినట్లు పీలేరు గ్రంథాలయ అధికారి అమరనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 75 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారులు రంగనాధన్ ని అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోన జడ్పీ హైస్కూల్ హెచ్ఎం చెంగల్రాయులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం రావడానికి ప్రముఖ కారణం గ్రంథాలయాలు దానికి కృషి సల్పినటువంటి గ్రంథాలయం ఉద్యమకారులు ఎస్ఆర్ రంగనాథం ,పాతూరు నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య, మాడపాటి హనుమంతరావు వీరు చేసిన సేవలు అమోఘం అపూర్వం వారు గ్రంథాలయాభివృద్ధికి చేసినటువంటి సేవలు వెలకట్టలేనిదని పేర్కొన్నారు.స్థానిక జడ్పీ హై స్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి కూడా గ్రంథాలయానికి వచ్చే పుస్తకాలు చదవాలని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయాధికారి అమరనాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో గ్రంధాలయ ఉద్యమకారులు చేసినటువంటి సేవలు భారతీయులందరినీ కూడా ఒక చైతన్యాన్ని తీసుకువచ్చింది అని చెప్పొచ్చు అన్నారు.పీలేరు పట్టణ స్థానిక పుస్తక వ్యాపార యజమానులు లోక సంజీవయ్య, లోక అమరనాథ్ శాఖా గ్రంధాలయానికి ఎస్ఎల్వి బుక్షాప్ యజమానులు లోక సంజీవయ్య, లోక అమరనాథ్. సుమారు రూ.15,000 కాంపిటీషన్ పుస్తకాలను విరాళంగా అందజేశారు. ఆదివారం స్థానిక గ్రంధాలయం లో ముఖ్య అతిధిలు స్థానిక ఉపాధ్యాయులు నరసింహులు. వారోత్సవాల సందర్భంగా పిల్లలకు రకరకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిలు నరసింహులు గ్రంధాలయాధికారి అమరనాథ్ స్కూల్ బీడీసీ. పి.మంజుల పాల్గొన్నారు.

నారా రామ్మూర్తి నాయుడుకు నివాళులు అర్పించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేవం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మృతి బాధాకరం అని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా, తెలుగుదేశం పార్టీలో మంచి నాయకునిగా ఎదిగిన ఆయన మరణం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్యాంపుకు ఎంపికైన ప్రొద్దుటూరు విద్యార్థి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్సీఈఆర్టి, ఎన్సీఎస్ఎం(నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజిఎంస్) మరియు విజ్ఞాణ భారతి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పరీక్ష విధ్యార్థి విజ్ఞాణ మంధన్(వీవీఎం) 2024-2025లో కడప జిల్లా నుండి ప్రొద్దుటూరు తఖ్వా హైస్కూల్లో 8వ తరగతి చదువుచున్న ఖురేషి సుమయ్య షాకీర్ జిల్లా ప్రధమ ర్యాంక్ సాధించి రాష్ట్ర స్థాయి క్యాంప్కు ఎన్నిక అయ్యారు. రాష్ట్ర స్థాయి క్యాంపుకు ఎన్నిక అయిన విధ్యార్ధిని కడప జిల్లా వీవీఎం కోఆర్డినేటర్ రామిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, తఖ్వా స్కూల్ కరస్పాండెంట్ డా.మహమ్మద్ షాకీర్ ఖురేషి, హెడ్ మినిస్ట్రేస్ శిరీష, వీవీఎం సెల్ కోఆర్డినేటర్ జయభారత్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్ధులు అభినందించారు.

కవిత్వాన్ని ఆస్వాధిస్తే ఆ మాధుర్యమే వేరు

బీటీ కళాశాల విశ్రాంత కరస్పాండెంట్ వై.ఎస్.మునిరత్నం

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

విశాలాంధ్ర- మదనపల్లె :కవిత్వంలోని మాధుర్యం ఆస్వాదిస్తేనే తెలుస్తుందని బీటీ కళాశాల విశ్రాంత కరస్పాండెంట్ వై.ఎస్. మునిరత్నం అన్నారు.ఆదివారం 57వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కవులు చుక్కానిలాంటి వారని, కవిత్వంలోని మాధుర్యం ఆస్వాదిస్తేనే తెలుస్తుందన్నారు. అనంతరం మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ తనకు కవితలు చదవడం, వినటం పట్ల ఎంతో ఆసక్తి ఉన్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి హాజరవడం జరిగిందన్నారు. అనంతరం జ్ఞానోదయ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీరోజు పుస్తకంలో 10 పేజీలు చదివితే జ్ఞానంతో ప్రతి వ్యక్తి జీవితం మారుతుందన్నారు. ఇక్కడున్న వారందరూ పుస్తకపతనం పట్ల ఆసక్తి ఉన్నవారేనన్నారు.

ఆఖర్లో టి.ఎస్.ఏ కృష్ణ మూర్తి సులోపక్యనం కథ చదివి ఆకట్టుకున్నారు. అదేవిధంగా కవులు హసీనా బేగం, వి.వి.ప్రసాద్, వి.వి. నాగరాజ, ప్రసాద్ శర్మ, యుగంధర అచారి, కుమారస్వామి, వాసు దేవ రావు, ప్రొఫెసర్ బి.శ్రీనివాసులు, హేమలత, నాగభూషణం, జి.రామ్మోహన్ నాయుడు, గాయత్రి దేవి, వాసా కృష్ణమూర్తి, రాఘవేంద్రరావు, మునిరత్నం తమ కవి తలను చదివి వినిపించారు. జ్ఞానోదయ పాఠ శాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలైన పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులు, రచయితలకు గ్రంథాలయం తరపున శాలువా, పుస్తకాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానోదయ పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది శిరీష, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బురదచల్లే ప్రయత్నం కాదు.. అవినీతిని నిరూపించండి : రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జగనన్నా కాలనీలలో ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని కేవలం బురదచల్లే ప్రయత్నం మానుకొని జరిగిన అవినీతి నిరూపించే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఆదివారం నాడు వైఎంఆర్ కాలనీలోని పోరెడ్డి నరసింహా రెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఇళ్లులేని నిరుపేదలు 23వేల మందికి జగనన్నా కాలనీలో ఇళ్ల స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపడ్తుంటే ఆయా ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని మాట్లాడటం ఎంతవరకు సమంజసం అన్నారు. బొల్లవరం జగనన్నా కాలనీలో 10,467మందికి, రామేశ్వరంలో 7,467 మందికి, మీనాపురంలో 4909 మందికి స్థలం కేటాయించడమే కాకుండా ఇళ్ల నిర్మాణానికి లక్షా 80వేలు ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణాలు చేపడ్తుంటే స్థలం కొనుగోలులో, ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని మాట్లాడటం వింతగా ఉందన్నారు. స్థలం కొనుగోలు చేసింది కలెక్టర్, అయితే అందులో అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారుల వద్ద నుండి రికార్డులు తెచ్చుకొని పరిశీలించండి అవినీతి జరిగిందని నిరూపించండి మాపై బురదజల్లడం తప్ప మరొకటి కాదన్నారు. అభివృద్ధి పరుగులు తీస్తున్నదంటున్నారు ప్రభుత్వం ఏర్పడి 5నెలలలో ఏ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చారో తెలపాలన్నారు. మా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నారు తప్ప కొత్తవి అభివృద్ధి పనులు చేపట్టడం లేదన్నారు. ఆర్టీసి బస్టాండు మా హయాంలో జరిగిందన్నారు. అలాగే రామేశ్వరం ఆర్టీపీపీ హై లెవెల్ బ్రిడ్జి, కూరగాయల మార్కెట్టు, రిలయన్స్ పెట్రోల్ బంక్ సర్కిల్ నుండి ఎర్రగుంట్ల రోడ్డు వాసవి సర్కిల్ వరకు రూ.5కోట్లతో రోడ్డు వెడల్పు, అలాగే ఇంజనీరింగ్ కళాశాల భవణ నిర్మాణాలు మా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని రాచమల్లు పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందందన్నారు. పధకాలే సక్రమంగా అమలు చేయలేని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తుందనుకోవడం కల్ల అన్నారు. ఈ సమావేశంలో పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, మన్నే సత్యం, మునివంశీధర్ రెడ్డి, పోసా భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రేపు అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో మృత్యుంజయ హోమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో 19వ తేదిన మంగళవారం ఆరుద్ర నక్షత్రం కనుక ఉదయం 7:00గంటలకు మృత్యుంజయ హెూమం జరుగుతుందని ఆలయ ఈఓ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు ఈ హెూమములు చేయించుకొని స్వామి, అమ్మవార్ల అనుగ్రహం పొందాలని, ఈ హెూమాలు చేయించుకోవాలని అనుకున్న వారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు.

వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ క్లబ్ సేవలో ప్రథమ స్థానం

విశాలాంధ్ర- పీలేరు : వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 164 సేవా కార్యక్రమాల్లో ను ప్రథమ స్థానంలో ఉందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ హెచ్.ఎస్ నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య కళ్యాణ మండపం పీలేరు నందు అట్టహాసంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ హెచ్.ఎస్నాగభూషణ, అబ్జర్వర్గా శ్రీనివాస రావు కార్యక్రమానికి సోమిశెట్టి సురేష్ బాబు గవర్నర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సోమిశెట్టి సురేష్ బాబు ఆర్యవైశ్య కళ్యాణమండపంనకు 100 కుర్చీలు అందజేశారు. సీడ్ బాల్స్ను తయారుచేసి చెట్లను పెంచే కార్యక్రమంలో విజయాన్ని సాధించినందుకుగాను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నుండి 16 కుట్టుమిషన్లు వచ్చాయి. ఈ డిస్టిక్ నుండి 2024వ సంవత్సరంలో సేవా కార్యక్రమాలకు గాను రూ.36, 87,247-00 వినియోగించారని గవర్నర్ తెలియజేశారు. డిస్టిక్ మొత్తంలో వాసవి క్లబ్ గ్రేటర్ పీలేరు, వాసవి కపుల్స్ క్లబ్ 164 సేవా కార్యక్రమాలను చేసి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐఈసి ఆఫీసర్స్ ముల్లంగి విజయ్ కుమార్ ఇస్స నాగలక్ష్మి వెలవలూరి వెంకటేష్, ఐపీసీ రమ్య రమేష్, తేజ యశస్వి గుప్తా, వైస్ గవర్నర్స్ పామిడి నాగరాజా, క్యాబినెట్ సెక్రటరీ పులిరాజా ఆనంద్ క్యాబినెట్ ట్రెజరర్ ఆమూరి మహీధర్ రీజన్ చైర్ పర్సన్స్ పామిడి జయచంద్ర ఓఆర్ నాగేంద్ర పి బాలాజీ జోన్ చైర్పర్సన్ జూటూరు అరవింద్ బాబు నరేంద్ర సకల రమేష్, రీజన్ సెక్రెటరీ గ్రంధి నరసింహులు డిస్టిక్ ఆఫీసర్స్ సకలహరి భరత్ పిఆర్ఓ పూనా ప్రభాకర్ చెట్టి, తులసి, 24 క్లబ్ ప్రెసిడెంట్స్, సెక్రటరీ,ట్రెజరర్లు, సభ్యులు పాల్గొన్నారు.

గ్రంధాలయంలో జిరాఫీ చెస్ పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం ప్రొద్దుటూరు ప్రధమ శ్రేణి గ్రంధాలయంలో జిరాఫీ చెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ లైబ్రేరియన్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ విధ్యార్ధులు చెస్ నేర్చుకోవడం వలన చురుగ్గా ఉంటారని తెలిపారు. ఎదుటి వారిని ఓడించడానికి ఎత్తుకు పై ఎత్తు వేస్తూ మీ చెస్ ఆటను ప్రారంభించాలని తెలిపారు. గ్రంధాలయంలో వివిధ రకాల పుస్తకాలు అన్ని సౌకర్యాలతో అందుబాటులో ఉన్నాయని ప్రతి ఆదివారం గ్రంధాలయానికి వచ్చి పుస్తకాలను చదివి నీ భవిష్యత్తును చక్కగా దిద్దుకోవాలని తెలిపారు. ఆ తరువాత జిరాఫీ చెస్ పోటీ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 52మంది విధ్యార్ధులతో పాటు చెస్ అకాడమీ కోచ్ నాగార్జున రెడ్డి, రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ లైబ్రేరియన్ గంగాధర్ రెడ్డి, ఆర్టీపిపి ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి, జెవివి కన్వీనర్ చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

18వ వార్డులో ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు

విశాలాంధ్ర- కావలి: కావలి పట్టణంలోని 18 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శానం హరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ముమ్మరంగా జరుగుతుంది. ప్రస్తుతం వార్డులో 537 మంది నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదైనట్లు వార్డు ఇన్చార్జి శానం హరి తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకోవడానికి ఉత్సాహం చూపిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు ఒక వరం లాంటిది అన్నారు. ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దకు ఏదైనా జరిగితే ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలబడుతోందన్నారు. సాధారణ మరణమైతే రెండు లక్షల రూపాయలు పరిహారం అందిస్తుందని, అదే యాక్సిడెంట్ అయితే ఐదు లక్షల రూపాయల వరకు ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పరిహారంగా అందిస్తుందని స్నానం హరి తెలిపారు. అదేవిధంగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీ సభ్యత్వాలు చేసుకోవడానికి ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు.

సోకజ్ నోటీసుకు సంజాయిసి ఇచ్చిన వెల్ఫేర్ అసిస్టెంట్లు

విశాలాంధ్ర- వరికుంటపాడు: విధులు ప్రభుత్వ పథకాలు అమలులో నిర్లక్ష్యం వహించిన వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఎంపీడీవో వేణు గోపాలరావు గురువారం సోకజ్ నోటీసు ఇచ్చారు. నోటీసులు తీసుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంజాయిసీతో కూడిన వినతి పత్రాన్ని జూనియర్ సహాయకులు రామకృష్ణకు అందజేశారు. ఎన్పీసీఐ బ్యాంకుకు ఆధార్ తో కూడిన లింకును చేయడంలో వలస వాసులు ఎక్కువగా ఉండటం వల్ల వారికి ఇచ్చినటువంటి లక్ష్యాన్ని పూర్తి చేయలేకపోయామన్నారు. వర్షం కారణంగా పాఠశాలలో మరుగుదొడ్ల ఫోటోలను ఆన్లైన్లో నమోదు చేసి రిపోర్టు ఇవ్వడంలో ఆలస్యమైనదని ఆ సంజాయితీలో పేర్కొన్నారు.

ఐఆర్‌సిఆర్ రక్త కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- కావలి: కావలి పట్టణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కావలి శాఖ ఆధ్వర్యంలో తలస్సేమియా డే కేర్ సెంటర్ ఆధునికరించిన కెకెఆర్ ఐఆర్‌సిఆర్‌రక్త కేంద్రం ప్రారంభోత్సవానికి ఆదివారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రక్త కేంద్రాన్ని ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కు రెడ్ క్రాస్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువాలుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ రక్తం చాలా విలువైందని, మనిషి ప్రాణాలను కాపాడటంలో యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. అన్ని దానాల కన్నా రక్తదానం చాలా విలువైందని పేర్కొన్నారు. మనిషి దైనందిన జీవితంలో రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణాలను కాపాడటంలో ఉన్న ఆనందం దేనిలోనూ ఉండదన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి సమాజానికి తమ వంతు భాగస్వాములు కావాలని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కోరారు.

వివాహ మహోత్సంలో మాజీ మంత్రి,మాజీ శాసనసభ్యులు

విశాలాంధ్ర- కావలి: నెల్లూరు మాగుంట లేఔట్ హెచ్.ఎన్.ఆర్. కళ్యాణ మండపం నందు ఆదివారం అల్లూరు మండలం వైయస్ ఆర్ సీపీ నాయకులు నీలం సాయికుమార్ కుమారుడు వివాహ మహోత్సవంలో నూతన వరుడు అచ్యుత సేన వధువు ప్రసన్న సాయి ని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి ,వైయస్ ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ అధికారులు సమావేశానికి డుమ్మా

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ ఆలూరి కొండమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎన్ మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కోరంకు ఐదు మంది ఎంపీటీసీలు, ఎంపీపీ, ఇద్దరు వైస్ ఎంపీపీలు హాజరవ్వగా సమావేశాన్ని ప్రారంభించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖకు చెందిన పలు అంశాలను కోరం ముందు చదివి వినిపించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని అధికారులు కోరగా పలు సమస్యలు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఆ శాఖలకు చెందిన సమస్యలను సంబంధిత శాఖ అధికారులు త్వరితగతన పరిష్కరిస్తామని సమావేశంలో హామీ ఇచ్చారు. ముఖ్యంగా హాజరు కావలసిన వ్యవసాయ శాఖ అధికారులు ఈ సమావేశానికి గైహాజర్ కావటం విశేషం. ముఖ్యంగా రైతులు వ్యవసాయ సాగు సిద్ధమవుతుండగా ఈ సమావేశంలో పలు సూచనలు సలహాలు నివృత్తి చేయాల్సిన సంబంధిత శాఖ అధికారులు రాకపోవటం విశేషం. ఒక్క వ్యవసాయ శాఖ అధికారులు తప్పిస్తే మిగతా అన్ని శాఖలకు చెందిన అధికారులు ఈ సమావేశంలో పాల్గొనడంతో సభ నిండుదనం సంతరించుకుంది. పలు అంశాలను సంబంధిత శాఖ అధికారుల ముందు చర్చించుకోవడానికి ఈ సమావేశం ఎంతో ఉపయోగపడింది. పెద్ద పట్టపు పాలెం ఎంపీటీసీ గంగన్న గారి యాదగిరి చెన్నాయ పాలెంకు బస్సు సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారం కోరడం జరిగింది. దానికి స్పందించిన ఆర్టీసీ అధికారులు డిఎం తో మాట్లాడి తమ ఊరికి బస్సు సదుపాయం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధి నిర్వహణ సాగించి పాలన అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఈ సమావేశంలో 21 శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనడంతో ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి అన్ని శాఖల అధికారులను క్షుణ్ణంగా రివ్యూ చేసి మండల ప్రత్యేక అధికారి సమక్షంలో సభ విజయవంతంగా జరగడంలో ప్రధాన భూమిక పోషించారు. మొత్తం మీద మండల సర్వసభ్య సమావేశం ఎలాంటి గొడవలు వివాదాలు లేకుండా సామరస్యంగా సమస్యలను విన్నవించుకొని పరిష్కారం దిశగా ఈ సర్వసభ్య సమావేశం విజయవంతంగా ముగిసింది.

పశుసంవర్గ శాఖ డైరెక్టర్‌ను కలిసిన మాలేపాటి

విశాలాంధ్ర-కొండాపురం :ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గా నియమితులైన టి. దామోదర్ నాయుడును బిజెపి రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షులు ఓరుగంటి మాధవరావు ఆధ్వర్యంలో కొండాపురం మండల అధ్యక్షులు మాలపాటి మల్లిఖార్జున విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చింతలదేవిలోని యన్‌కె బిసిలో ఉన్నటువంటి సమస్యలను వివరించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. దానికి వారు స్పందిస్తూ అన్ని విధాల సహకరిస్తామన్నారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలి

విశాలాంధ్ర- కావలి: అవినీతి వెతిరేక చట్టాలు పై అవగాహన పెంచుకొని మహాత్మా గాంధీ కలలు కన్నా అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని లోక్ సత్తా ఉద్యమ నేత యం .మలకొండా రెడ్డి కోరారు . అయన మాట్లాడుతూ అవినీతి వెతిరేక చట్టాల పై ప్రజలు అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.మన దేశ ఆర్థిక, రాజకీయ, సామజిక పురోగతికి అవినీతి ఒక ప్రధాన అవరోధమని తెలిపారు. ముఖ్యంగా అవినీతిని నియంత్రించడానికి కేంద్ర స్థాయిలో సివిసి సిబిఐ, లోక్ పాల్ రాష్ట స్తాయిలో ఎసిబి, సిఐడి, లోక యుక్తా ద్వారా అవినీతి ని నిర్మూలించడానికి కృషి చేస్తున్నారన్నారు. లంచం ఇవ్వడము తీసుకోవడం నేరమని తెలిపారు. అవినీతిని నియంత్రణ చేయడానికి ప్రజా ప్రతినిధులు, పౌర సంస్థలు నిరంతరం కృషి చేయాలని కోరారు.

కుక్కలపై యుద్ధం ప్రకటించిన ఎంపీడీవో

విశాలాంధ్ర - కావలి రూరల్: కావలి మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి కుక్కల పై యుద్ధం ప్రకటించింది. ప్రతి పల్లెలో గ్రామ సింహాలు ఎక్కువగా ఉండటం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వాటి నివారణకు తక్షణం చర్యలు చేపట్టాలని పశుసంవర్ధక శాఖ వైద్యుడు డాక్టర్ నాయక్ సూచించారు. కావలి మండలంలో అన్ని పంచాయతీల్లో సుమారు ఐదువేల నుంచి పదివేల వరకు కుక్కలు ఉన్నాయని తెలిపారు. వాటి వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన కుక్కల సంతనోత్పత్తి తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దానికి స్పందించిన పశు వైద్యులు డాక్టర్ నాయక్ మాట్లాడుతూ కుక్కలకు రాబిస్ టీకాలు వేయడం జరిగిందని, వాటి సంతన ఉత్పత్తి తగ్గించడానికి ఆపరేషన్ చేయడానికి వసతులు కల్పిస్తే కుక్కలకు ఆపరేషన్ చేసి నివారణకు సహకరిస్తానని డాక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని మున్సిపాలిటీ కమిషనర్ తో చర్చించి కుక్కల ఆపరేషన్ కు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని కేవలం ఎంపిడిఓ సిహెచ్ శ్రీదేవి హామీ ఇచ్చారు.

అయ్యప్ప స్వామి పడిపూజలో కావలి శాసనసభ్యులు

విశాలాంధ్ర- కావలి: కావలి పట్టణంలోని 37 వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు స్వామి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి ఆదివారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు తప్పకుండా ఉండాలని, స్వామివారి చల్లని చూపు తప్పక ఉంటుందని అభిలాషించారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని ఎమ్మెల్యే వేడుకొన్నారు.

ప్రభుత్వ హాస్టల్ భవనాలపై మంత్రికి ఎమ్మెల్యే కాకర్ల వినతి

విశాలాంధ్ర-ఉదయగిరి : వెనుకబడిన మెట్ట ప్రాంతమైన స్థానిక నియోజకవర్గంలో ఆరు ప్రభుత్వ హాస్టల్‌లు ఉన్నాయని వాటిలో సుమారు 342 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఆరు భవనాలకు కాలం చెల్లి అధ్వానంగా మారి శిథిలా వ్యవస్థకు చేరుకున్నాయి వాటి స్థానాలలో కొత్త భవనాలు నిర్మాణం చేయడంతో పాటు కొన్నిచోట్ల మరమ్మతులు కూడా చేయవలసిన అవసరం ఉందని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ రాష్ట సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల వీరాంజనేయులును కలిసి శనివారం అమరావతిలో వినతిపత్రం అందజేశారు.అభద్రతాభావంతో విద్యార్థులు వర్షాకాలం కంటిమీద కునుకు లేకుండా ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందని ఆందోళనగా ఉన్నారు. ఉరుస్తున్న వర్షం నీరు ఊడుతున్న పెచ్చులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుచేత అవసరమైనచోట్ల కొత్త భవనాలు, పై కప్పులు,మరమ్మత్తులు, ఫ్లోరింగ్, కాంపౌండ్ గోడలు అత్యవసరంగా చేయవలసిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్ ఓ వాటర్ ప్లాంట్ లనుకూడా ఏర్పాటు చేయాలని కోరారు. కనుక యుద్ధ పాతిపదికన ఈ బడ్జెట్ లో కేటాయించిన నిధుల్లో మా మెట్ట ప్రాంతమైన హాస్టల్ భవనాలు మరమ్మతులకు 77. 92 లక్షలు నిధులు కేటాయించాలని మంత్రి కి వినతి పత్రం అందజేశారు.

డ్రైనేజ్ కాలవల్లో వెంటనే పూడికలు తీయాలి : ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:ఒకటో డివిజన్లోని నారాయణ రెడ్డి పేట ఉర్దూ స్కూల్ .స్ట్రీట్ లో ఉన్న డ్రైనేజ్ కాలవలను వెంటనే పూడికలు తీయాలి ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తోంది. ఒకటవ డివిజన్లోని డ్రైనేజీ కాలువలు పూడికలు తీయించాలి. డ్రైనేజ్ నీళ్లు ఇండ్లులోకి రాకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని ఏఐవైఫ్ నెల్లూరు జిల్లా కన్వీనర్ షేక్ మున్నా, రైతు సంఘం అధ్యక్షులు షేక్ షానవాజ్ డిమాండ్ చేశారు. ఇళ్లల్లో మురకి నీరు పారడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు అనారోగ్యం పాలవుతున్నారు. డెంగ్యూ,చికెన్గునియ ఇలాంటి విష జరాలు విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యందీనికి కారణం,గతంలో ఎన్నో సార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా కార్పొరేషన్ అధికారులు పట్టించుకోలేదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పాయింట్లు అని చెప్పి విచ్చలవిడిగా గుంటలు ఎక్కడంటే అక్కడ త్రవ్వేశారు వాహనాలు ఈ గుంటలో పడి స్థానికులు కాళ్లు చేతులు విరిగిపోయే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా కార్పొరేషన్ సిబ్బంది కమిషనర్ ఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అక్కడ నివసిస్తున్న ప్రజలు పలు విష జ్వరాల బారిన పడిన వాళ్ళకి అవసరమైనటువంటి మందులు అందించాలని వారు డిమాండ్ చేశారు. రూరల్ ఎమ్మెల్యే దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రమణయ్య, చెంచమ్మ, భారతి, ఏఐవైఫ్ నాయకులు షాజహాన్, బాషా తదితరులు పాల్గొన్నారు.

మా పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-కావలిరూరల్: కావలి మండలం తుమ్మలపెంట పంచాయతీ మోర్లవారి పాలెంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 17 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు విద్య బోధన చేస్తున్నారు. ఆ పాఠశాలలో అన్ని వసతులు ఉన్న ప్రహరీ గోడ లేకపోతే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా పశువులు గేదెలు పాఠశాలలోకి వస్తున్నాయని విద్యార్థులు ఉపాధ్యాయులు చెబుతున్నారు. చుట్టూ ముళ్లపోదలు ఉండటంవల్ల విష సర్పాలు సైతం పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయని విద్యార్థులు తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేందుకు నిధులు లేకపోవడంతో ఒక ప్రహరీ గోడ నిర్మించడం వీలు కుదరలేదని ఉపాధ్యాయురాలు తెలిపారు. పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటు చేస్తే పశువులు పాఠశాల ఆవరణ లోకి రాకుండా ఉండేందుకు అవకాశం ఉందన్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రి అయితే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి ప్రహరీ గోడ నిర్మాణమునకు సహకరించాలని ఆ గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

పన్నులు సకాలంలో చెల్లించండి :మంత్రి పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సకాలంలో పన్నులు చెల్లించి.. నెల్లూరును స్మార్ట్ సిటీ చేసేందుకుఅందరూసహకరించాలనిరాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ విజ్ఞప్తి చేశారు.కార్పొరేషన్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్నులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.సమీక్ష సమావేశం అనంతరం మంత్రి నారాయణ మీడియాతోమాట్లాడారు.మొండి బకాయిలపై సోమవారం నుంచి శనివారం వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని వెల్లడించారు.స్థానిక సంస్థలుమనుగడ సాధించాలంటే కార్పొరేషన్ లో మునిసిపాలిటీలో ప్రజలు తప్పనిసరిగా టాక్స్ కట్టాలన్నారు.. ప్రాపర్టీ టాక్స్ ఏడాదికి 71 కోట్లు వస్తుందని.. అధికారులు స్పెషల్ డ్రైవ్ చేస్తే 100 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. ఇప్పటికే 93 కోట్ల రూపాయల పాత బకాయిలు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాల్సి ఉందన్న ఆయన.. అభివృద్ధి పనులు త్వరితగతిన జరగాలంటే ప్రజలు తప్పనిసరిగా టాక్స్ చెల్లించాలన్నారు.టౌన్ ప్లానింగ్ నిబంధనల మేరకే ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలని.. అవసరమైన అన్ని అనుమతులు నిర్ణీత సమయంలోనే వచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.వైసీపీ హయాంలో టౌన్ ప్లానింగ్ విభాగాన్ని నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో కమిషనర్ సూర్యతేజ తో పాటు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి దేవస్థానంలో అలరించిన
కావలి జయం కూచిపూడి నాట్యాలయ విద్యార్థునుల నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర- కావలి:శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునందు జరుగుతున్న కార్తీక మాస బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు కార్తీక పౌర్ణమి పర్వదినాన కావలికి చెందిన జయం కూచిపూడి నాట్యాలయ విద్యార్థినులచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగినది. ఈ ప్రదర్శనలో భావన,నికిత,మాన్వి సంహిత, సమన్విత,మహిత,మేఘ శ్రీ,బావికా, జానకి శ్రీయ మరియు శ్రీదేవిజ్ఞ చిన్నారులు తమ నృత్య ప్రదర్శనతో ఆ పరమశివునికి నాట్య నిరాజనాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో జయం కూచిపూడి నాట్యాలయ నాట్య గురువు జిబిఎస్ జాహ్నవి మరియు కార్యనిర్వాహకురాలు ఎం జమున పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన ఈవో చిన్నారులకు మేమేంటోలు మరియు ప్రసాదములు అందజేశారు.

దివ్యాంగుల సేవా కేంద్రంలో వనభోజనాలు
బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కార్తీక మాసం పురస్కరించుకొని సాక్షమ్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో మూడో మైలు వద్ద దివ్యాంగుల సేవా కేంద్రంలో సుమారు 50 మంది దివ్యాంగులతో వనభోజ నాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించి తద్వారా సమసమాజ స్థాపనలో వారిని భాగస్వామ్యం చేయడం ద్వారా సుస్థిరాభివృద్ధి లక్యాలను సాధించవచ్చునని,దివ్యాంగులు ఇతరులకు ఏవిధంగా కూడా తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారన్నారు.భారత్ నిర్దేశిత లక్ష్యాలను అధిరోహించడంలో దివ్యాంగుల భాగస్వామ్యం ముఖ్యమనే చెప్పాలన్నారు. గతంలో లాగా వారిని కేవలం లబ్ధిదారు లుగా మాత్రమే కాకుండా కొత్త చరిత్రకు పునాది వేసే వ్యక్తులకుగా పరిగణించాలినీ.,వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను వినియో గించుకుని పురోగతి వైపు అడుగులు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగయ్య, బాలసుబ్రమణ్యం, నవీన్,వినయ్ రాము లమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరికి నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దగదర్తి:దగదర్తి మండలానికి చెందిన నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మాజీ చైర్మన్ తాళ్లూరు రమణయ్య నాయుడు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం దగదర్తిలోని వారి నివాసానికి చేరుకొని రమణయ్య నాయుడు చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.నెల్లూరులోని గోమతి నగర్లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన టిడిపి కార్యకర్తలు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూగత ఐదేళ్ల పాలన ప్రజా వ్యతిరేకంగా సాగిందన్నారు. అందుకనే ప్రజలు ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశారని.. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగా సభ్యత్వం నమోదు కార్యక్రమంపై కార్యకర్తలు వారు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసి విజేతారెడ్డి పాల్గొన్నారు.

నేడు విశ్వనాథ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న విశ్వనాథ స్వామి వారికి కార్తీకమాసం మూడో సోమవారం సందర్భంగా అంగరంగ వైభవంగా స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం సాయంత్రం ఏడు గంటలకు నిర్వహించబడును. ప్రత్యేక అలంకారంలో విశ్వనాథ స్వామి వారి దర్శనం ఇవ్వబడును ఉభయ దాతలుగా పిడూరు మాజీ సర్పంచ్ మన్నెమాల సాయి మోహన్ రెడ్డి సుప్రియ దంపతులు వ్యవహరిస్తున్నారు. భక్తులందరికీ ఇదే మా ఆహ్వానమన్నారు.

కార్తీక కాపుల వనభోజన మహోత్సవానికి ఆహ్వానం

విశాలాంధ్ర- కావలి :కాపుల కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని కాపు సోదరులు ఆదివారం ప్రత్యేకంగా ఆహ్వానించారు. నవంబర్ 24వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు కావలి పట్టణంలోని కావలి చెరువు సమీపంలోని యేటూరి రామిరెడ్డి కల్యాణ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో తప్పక పాల్గొంటానని ఎమ్మెల్యే వారికి తెలిపారు..

అనారోగ్యంతో వృద్ధురాలి మృతి

విశాలాంధ్ర -వరికుంటపాడు :మండలంలోని విరువూరు ఎస్సీ కాలనీ సమీపంలో రహదారిపై అనారోగ్యంతో కంచు అచ్చమ్మ (64) మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సాతువారి పల్లి గ్రామానికి చెందిన అచ్చమ్మ గత కొంతకాలంగా కుటుంబానికి దూరంగా ఎస్సీ కాలనీ బస్సు షెల్టర్‌లో నివాసముంటున్నట్లు తెలిపారు.

విడవలూరులో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర -విడవలూరు : విడవలూరులో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నాలుగో దినం కవి సమ్మేళనాలు సెమినార్లు, రచయిత సందేశాలు గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్జీవో శేఖర్ గ్రామస్తులు నాగేశ్వరరావు విచ్చేశారు. మన భారతదేశం రచయితలకు పుట్టినిల్లని వారికి మన దేశం పెద్దపీట వేసిందని మరియు వారి ఇచ్చినటువంటి సందేశాల ద్వారా మనం అనేకమైనటువంటి మంచి విషయాలు తెలుసుకోగలమన్నారు. అదేవిధంగా రాజులైనటువంటి శ్రీకృష్ణదేవరాయలు ఆయన ఆస్థానంలోని అష్ట దిగ్గజాల గురించి మన దేశంలోని అన్ని భాషల్లో ఉన్న కవులు గురించి అనేక విషయాలకు తెలియజేశారు. అనంతరం పిల్లలకు క్విజ్ ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగింది. తరువాత మ్యూజికల్ చైర్ కూడాను జరపడం జరిగింది. తర్వాత స్నాక్స్ పంచడంతో కార్యక్రమం ముగిసింది.